


మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news








PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

| కర్నూలు : ఎడిటర్ : ఐ.లింగమూర్తి | సంపుటి : 5 సంచిక : 78 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | శనివారం 15-08-2026 |
|---|---|---|---|---|---|




### తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

## 2.0 నిర్వహణకు కేబినెట్ నిర్ణయం

**పలు కీలక అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం**

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈరోజు (శుక్రవారం) రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మంత్రి మండలి పలు నిర్ణయాలు తీసుకుంది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఈ సదస్సు నిర్వహించనుంది. ఈ సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను కేబినెట్ ఏర్పాటు చేయనుంది. గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనుంది. ఫ్యూచర్ సిటీ ప్లాన్‌ను ప్రజలకు వివరించనుంది. తెలంగాణలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మాతో పాటు వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా సదస్సు నిర్వహించనుంది. వివిధ రంగాల్లో తెలంగాణ స్టార్టప్, పరిశ్రమలు సాధించిన విజయాలు.. వివిధ రంగాల కొత్త ఆవిష్కరణల ప్రదర్శన ఏర్పాటు చేయాలని మంత్రులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

### ఎన్నికలకు ముందు...

# కీలక అడుగు..!!

**బీసీలకు అదిరిపోయే శుభవార్త.. !!**

- స్థానిక సంస్థల్లో 34శాతం రిజర్వేషన్..! ప్రభుత్వానికి చేరిన నివేదిక
- అధికారంలోకి వచ్చిన తర్వాత హామీని అమలు చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు
- రాష్ట్రవ్యాప్తంగా వివరాలను సేకరించి అధ్యయనం చేయించారు
- కమిషన్ నివేదిక ఇప్పుడు ప్రభుత్వానికి చేరింది
- స్థానిక సంస్థల వారీగా రిజర్వేషన్లను ఎలా ఖరారు చేయాలి...
- ..అన్న అంశాల్లో కమిషన్ చేసిన సిఫార్సులు ఇప్పుడు కీలకం కానున్నాయి
- ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు చేపట్టనుంది
- ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది

2 లో




ఏపీలో బీసీ ప్రజలకు కూటమి సర్కార్ త్వరలోనే అదిరిపోయే శుభవార్త చెప్పబోతుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పన హామీని అమలు దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా, బీసీల సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనాన్ని అధ్యయనం చేసిన డెడికేటెడ్ కమిషన్ తన నివేదికను సమర్పించింది. కమిషన్ సిఫార్సుల ఆధారంగా త్వరలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న కూటమి ప్రభుత్వ హామీ అమలుకు మరో కీలక అడుగు పడింది. రిజర్వేషన్లపై న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా.. బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనుకబాటుతనాన్ని అధ్యయనం చేసిన ఏకసభ్య డెడికేటెడ్ కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని కమిషన్ సిఫార్సులపై ఇప్పుడు ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

**హామీ నుంచి అమలు దిశగా...** ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన ప్రధాన హామీల్లో 34 శాతం రిజర్వేషన్ ఒకటి. స్థానిక సంస్థల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచేలా ఈ రిజర్వేషన్లు అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీని అమలు చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. అయితే రిజర్వేషన్ల అమలుకు న్యాయపరమైన అంశాలు అడ్డంకిగా మారకుండా.. ముందుగా సమగ్ర అధ్యయనం చేయాలని నిర్ణయించింది.



**ఎందుకు డెడికేటెడ్ కమిషన్?...** స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను నిర్ణయించేందుకు కేవలం జనాభా లెక్కలు సరిపోవు. బీసీల సామాజిక, ఆర్థిక పరిస్థితులతో పాటు.. స్థానిక సంస్థల్లో వారి రాజకీయ ప్రాతినిధ్యం, వెనుకబాటుతనాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసి.. రాష్ట్రవ్యాప్తంగా వివరాలను సేకరించి



### ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్‌ను..

## కొట్టివేసిన సుప్రీంకోర్టు

- అసైన్‌మెంట్ భూములు స్వాధీనం చేసుకున్న తర్వాత పూలింగ్ చేశారని ఆరోపణలు
- కొందరికి లబ్ధి చేకూర్చేందుకు ప్రణాళిక ప్రకారం కుట్ర పన్నారని వాదించారు..
- రాజకీయ కారణాలతో ఇలాంటి అంశాలు లేవనెత్తుతున్నారని సీజేఐ వెల్లడి...
- ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను గతంలోనే హైకోర్టు క్వాష్ చేసింది
- దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. హైకోర్టు నిర్ణయాన్ని సమర్థించింది

2



### పోలవరం, వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతిపై

## సీఎం సమీక్ష

**జలధార- జలహారతి కార్యక్రమాల అమలుపై సీఎం దిశానిర్దేశం**

- పోలవరం ప్రాజెక్టులో నిన్నటి వరకూ 89.9 శాతం మేర సివిల్ పనులు పూర్తి
- పోలవరం ఎడమ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి అవుతున్నాయి..
- ఈసీఆర్‌ఎఫ్ డ్యామ్ గ్యాప్-1, గ్యాప్-2లో పనులు శరవేగంగా చేపట్టాం..

## భారీ వర్షాలు.. వచ్చేస్తున్నాయ్!



**ఏపీలో మూడ్రోజుల పాటు వర్షాలు..**

- ఈ జిల్లాలకు రెయిన్ అలర్ట్.. పిడుగులు పడే అవకాశం
- పలు జిల్లాలకు వర్షసూచన జారీ చేసింది
- ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది

ఏపీలో రాబోయే మూడ్రోజుల పాటు వానలు పడనున్నాయి. ఈ మేరకు అమరావతి వాతావరణశాఖ వెదర్ బులిటెన్ విడుదల చేసింది. పలు జిల్లాలకు వర్షసూచన జారీ చేసింది. పలు ప్రాంతాలకు పిడుగుపాటు హెచ్చరికలు కూడా ఇచ్చింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూడా హెచ్చరించింది.




ఆంధ్రప్రదేశ్, యానంలో దిగువ ట్రోపో ఆవరణములో వాయువ్య దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా ఏపీలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలను అమరావతి వాతావరణ కేంద్రం విడుదల చేసింది. ఏపీలో రాబోయే మూడ్రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశముందని అధికారులు అంచనా వేశారు. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వానలు పడతాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. పలు జిల్లాల్లో పిడుగులు కూడా పడే ప్రమాదం పొంచి ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులు

..2వ పేజీలో

### అధునాతన అగ్నిమాపక వాహనాలు..

# ప్రారంభించిన సీఎం చంద్రబాబు..!!

**రాష్ట్ర అగ్నిమాపకశాఖలోకి మరికొన్ని ఆధునిక వాహనాలు రానున్నాయి**

- తాజాగా 58 ఆధునిక ఫైర్‌ఫైటింగ్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన సీఎం
- ఇప్పటికే రూ.33 కోట్లతో 65 ఫైర్‌ఫైటింగ్ వాహనాలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది



**అమరావతి :** రాష్ట్ర అగ్నిమాపకశాఖలోకి మరికొన్ని ఆధునిక వాహనాలు రానున్నాయి. తాజాగా 58 ఆధునిక ఫైర్‌ఫైటింగ్ వాహనాలను ముఖ్యమంత్రి చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. 25 అధునాతన ఫైర్ ఫైటింగ్ వాహనాలు.. 20 వాటర్ బౌజర్లు.. 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ ఫైర్‌ఫైటింగ్ వాహనాలను లాంచ్ చేశారు. గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేలా 25 అధునాతన ఫైర్‌ఫైటింగ్ వాహనాలను అగ్నిమాపక శాఖ సమకూర్చుకుంది. భారీ అగ్నిప్రమాదాల్లో మంటలను అదుపు చేయడానికి అవసరమయ్యే నిరంతర నీటి సరఫరాకు 20 వాటర్ బౌజర్లు కొనుగోలు చేసింది. ఇరుకైన, రద్దీ ప్రాంతాల్లోకి వేగంగా చేరుకునేలా 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ ఫైర్‌ఫైటింగ్ వాహనాలు పనిచేస్తాయి. తొలి దశలో ఇప్పటికే రూ.33 కోట్లతో 65 ఫైర్‌ఫైటింగ్ వాహనాలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. వాహనాల ప్రత్యేకతలను అధికారులు సీఎంకు వివరించారు. కార్యక్రమంలో హోంమంత్రి అనిత, అగ్నిమాపక శాఖ డీజీ వెంకటరమణ, అధికారులు పాల్గొన్నారు.

### జనగణన-2027పై కేంద్రం కీలక

## నోటిఫికేషన్..!!

**తొలిసారిగా సమగ్ర కుల గణన**

- దేశంలోనే తొలిసారిగా యాప్‌లు, డిజిటల్ సాధనాల ద్వారా జనాభా లెక్కల సేకరణ
- 15 రోజుల పాటు స్వయంగా వివరాలను నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించనున్నారు




**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా చేపట్టనున్న 'జనగణన-2027'పై కేంద్ర హోంశాఖ కీలక నోటిఫికేషన్ విడుదల చేసింది. స్వాతంత్ర్యం అనంతరం

..2లో..

పల్లె సాక్షి

శనివారం 15 ఆగస్టు, 2026

# ఎన్నికలకు ముందు కీలక అడుగు..!!

**(మొదటిపేజీ తరువాయి)** అధ్యయనం చేయించారు.

**రాజీవ్ రంజన్ మిశ్రా కసరత్తు...** రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృ త్వంలో ఏర్పాటైన ఏకసభ్య కమిషన్.. జిల్లా ల వారీగా పర్యటించింది. బీసీ సంఘాలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతిని ధులు, అధికారులు, ఇతర వర్గాలతో సంప్ర దింపులు జరిపింది. బీసీల సామాజిక, ఆర్థిక పరిస్థితులు.. స్థానిక సంస్థల్లో వారి ప్రాతినిధ్యం.. రిజర్వేషన్లకు సంబంధించిన అంశాలపై వివరాలు సేకరించింది.

**ఇప్పుడు ప్రభుత్వం ముందున్న పని...** కమిషన్ నివేదిక ఇప్పుడు ప్రభుత్వానికి చేరింది. బీసీలకు ఎంత శాతం రిజర్వేషన్ కల్పించాలి.. ఏ విధంగా అమలు చేయాలి..




స్థానిక సంస్థల వారీగా రిజర్వేషన్లను ఎలా ఖరారు చేయాలి.. అన్న అంశాల్లో కమిషన్ చేసిన సిఫార్సులు ఇప్పుడు కీలకం కానున్నాయి. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు చేపట్టనుంది.

**ఎన్నికలకు ముందు కీలక అడుగు...** స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహాలు జరుగుతున్న సమయంలో బీసీ రిజర్వేషన్లపై కమిషన్ నివేదిక రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికల హామీని అమలు చేయడంతో పాటు.. రిజర్వేషన్ల విషయంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్‌ను
## కొట్టివేసిన సుప్రీంకోర్టు

**అసైన్‌మెంట్ భూములు స్వాధీనం చేసుకున్న తర్వాత పూలింగ్ చేశారని ఆరోపణలు**

**కొందరికి లబ్ధి చేకూర్చేందుకు ప్రణాళిక ప్రకారం కుట్ర పన్నారని వాదించారు..**

**రాజకీయ కారణాలతో ఇలాంటి అంశాలు లేవనెత్తుతున్నారని సీజేఐ వెల్లడి...**

**ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను గతంలోనే హైకోర్టు క్వాష్ చేసింది**

**దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. హైకోర్టు నిర్ణయాన్ని సమర్థించింది**



**ఢిల్లీ:** అమరావతి అసైన్డ్ భూముల ల్యాండ్ పూలింగ్‌పై పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సీజేఐ ధర్మాసనం డిస్మిస్ చేసింది. అసైన్‌మెంట్ భూములు స్వాధీనం చేసుకున్న తర్వాత పూలింగ్ చేశారని ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. కొందరికి లబ్ధి చేకూర్చేందుకు ప్రణాళిక ప్రకారం కుట్ర పన్నారని వాదించారు. అయితే.. రాజకీయ కారణాలతో ఇలాంటి అంశాలు లేవనెత్తుతున్నారని సీజేఐ పేర్కొన్నారు. ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను గతంలోనే హైకోర్టు క్వాష్ చేసింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. హైకోర్టు నిర్ణయాన్ని సమర్థించింది. ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన రెండు పిటిషన్లను డిస్మిస్ చేసింది.

## భారీ వర్షాలు వచ్చేస్తున్నాయ్!

**(మొదటిపేజీ తరువాయి)** హెచ్చరికలు జారీ చేసింది. రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రంలో వాతావరణ సూచనలు ఎలా ఉన్నాయనేది చూద్దాం. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్‌లో ఈరోజు, రేపు, ఎల్లుండి తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 -50 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. ఇక రాయలసీమకు కూడా వర్షసూచన జారీ చేసింది. ఈ ప్రాంతంలో మోస్తరు వర్షాలు లేదా జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఇప్పటికే పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే మూడ్రోజుల పాటు కూడా వానలు కొనసాగున్నాయని వాతావరణశాఖ హెచ్చరికలతో తెలుస్తోంది. అయితే ఎల్‌నినో ప్రభావంతో సాధారణ వర్షపాతం కంటే తక్కువ నమోదవుతోంది.

## జనగణన-2027పై కేంద్రం...
## కీలక నోటిఫికేషన్..!!

తొలిసారిగా సమగ్ర కుల గణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. జనగణనలో పౌరులను అడిగే 40 ప్రశ్నలతో కూడిన జాబితాను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నోటిఫై చేసింది. జనగణన ప్రశ్నావళిలోని 10వ ప్రశ్నగా ఎస్సీ, ఎస్టీ, కులానికి సంబంధించిన వివరాలను నమోదు చేసేందుకు ప్రత్యేక అవకాశం కల్పించారు. దేశంలోనే తొలిసారిగా యాప్‌లు, డిజిటల్ సాధనాల ద్వారా జనాభా లెక్కల సేకరణ చేపట్టనున్నారు. 15 రోజుల పాటు స్వయంగా వివరాలను నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించనున్నారు. రూ.11,718.24 కోట్ల అంచనా వ్యయంతో జనగణన-2027ను రెండు దశల్లో నిర్వహించనున్నారు. తొలి దశలో 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య గృహాల నమోదు, వసతులకు సంబంధించిన వివరాల సేకరణ చేపట్టనున్నారు. రెండో దశలో 2027 ఫిబ్రవరిలో జనాభా, విద్య, ఉపాధి, కులానికి సంబంధించిన వివరాల సేకరణ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. జనగణనలో పౌరులు అందించే వ్యక్తిగత వివరాలకు చట్టపరమైన రక్షణ కల్పించారు. సెన్సస్ యాక్ట్, 1948లోని సెక్షన్ 15 ప్రకారం పౌరుల వ్యక్తిగత సమాచారానికి పూర్తి చట్టబద్ధ రహస్య రక్షణ ఉంటుంది.

## పాదగయ క్షేత్రానికి పవన్ సతీమణి..
## ఆలయంలో ప్రత్యేక పూజలు

**కాకినాడ :** పిఠాపురం నియోజకవర్గంలోని పలు ఆలయాలను ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా సందర్శించారు. శ్రావణ మాసం తొలి శుక్రవారాన్ని




పురస్కరించుకుని పాదగయ క్షేత్రంలో కుక్కుటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్ సతీమణికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఆపై శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానాన్నీ లెజినోవా సందర్శించారు. అలాగే కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామం భీమేశ్వర స్వామి, అమ్మవార్లనూ అన్నా లెజినోవా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న పవన్ సతీమణికి రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్, జనసేన ఇన్‌ఛార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అన్నా లెజినోవా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, ఇటీవల పవన్ కల్యాణ్‌కు ముంబైలోని ఆస్పత్రిలో భుజానికి సంబంధించిన శస్త్రచికిత్స విజయవంతమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఏపీలోని పలు ఆలయాలను పవన్ సతీమణి సందర్శించి మొక్కులు చెల్లించుకుంటున్నట్లు తెలుస్తోంది. కొద్దిరోజుల క్రితం తిరుమల శ్రీవారిని కూడా అన్నా లెజినోవా దర్శించుకున్నారు. అలిపిరి మెట్ల మార్గం గుండా కాలినడక తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకున్న విషయం తెలిసిందే.

## రాహుల్ గాంధీకి ఊరట..

**పరువు నష్టం కేసును కొట్టేసిన సుప్రీం**

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి సుప్రీం కోర్టులో తాజాగా ఊరట దక్కింది. సావర్కర్‌పై వ్యాఖ్యలకు సంబంధించి నేరపూరిత పరువు నష్టం కేసును సర్వోన్నత న్యాయస్థానం తాజాగా



కొట్టేసింది. ఈ కేసులో లఖ్నవూ మెజిస్ట్రేట్ జారీ చేసిన సమన్లను కోర్టు కొట్టేసింది. ఈ కేసుకు సంబంధించిన ముందస్తు అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయలేదని పేర్కొంది. భారత్ జోడో యాత్ర సందర్భంగా ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో వివాదాస్పదమైన విషయం తెలిసిందే. రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం చెబుతూ నృపేంద్ర పాండే కేసు దాఖలు చేసేందుకు ప్రయత్నించారు. సెక్షన్ 153ఏ కింద కేసు నమోదు కోసం అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్‌ను ఆశ్రయించారు. అయితే, ఈ పిటిషన్‌ను ఏసీజేఎమ్ తోసిపుచ్చారు. ఈ తీర్పును పిటిషనర్ సెషన్స్ కోర్టులో సవాలు చేయగా న్యాయస్థానం కేసును మళ్లీ మెజిస్ట్రేట్‌కు బదిలీ చేసింది. ఈ క్రమంలో లఖ్నవూ మెజిస్ట్రేట్ రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేశారు. సమన్లను సవాలు చేస్తూ రాహుల్ గాంధీ హైకోర్టును ఆశ్రయించారు. తమపై క్రిమినల్ చర్యలను కొట్టేయాలని అభ్యర్థించారు. అయితే, ఈ దశలో తాము జోక్యం చేసుకోలేమని అలహాబాద్ హైకోర్టు తేల్చి చెప్పింది. సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేసుకోవాలని రాహుల్ గాంధీకి సూచించింది. ఈ క్రమంలో సుప్రీం కోర్టును ఆశ్రయించిన రాహుల్ గాంధీకి తాజాగా ఊరట దక్కింది. సెక్షన్ 153ఏ కింద చర్యలు చేపట్టేందుకు కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వాల ముందస్తు అనుమతి లేని కారణంగా రాహుల్‌పై దాఖలైన కేసును కొట్టేస్తున్నట్టు పేర్కొంది. అయితే, స్వాతంత్ర సమరయోధుల గురించి ఇలాంటి వ్యాఖ్యలు భవిష్యత్తులో చేయొద్దని కూడా సుప్రీం కోర్టు రాహుల్ గాంధీకి స్పష్టం చేసింది.

## పోలవరం, వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతిపై సీఎం సమీక్ష

**జలధార- జలహారతి కార్యక్రమాల అమలుపై సీఎం దిశానిర్దేశం ...పోలవరం ప్రాజెక్టులో నిన్నటి వరకూ 89.9 శాతం మేర సివిల్ పనులు పూర్తి**

**పోలవరం ఎడమ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి అవుతున్నాయి.....ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్-1, గ్యాప్-2లో పనులు శరవేగంగా చేపట్టాం..**

**అమరావతి :** పోలవరం, వెలిగొండ ప్రాజెక్టులకు సంబంధించి పనుల పురోగతి సహా వివిధ అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ప్రాధాన్య క్రమంలో పూర్తి చేయనున్న 36 ప్రాజెక్టులు, రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి విడుదల తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. లోటు వర్షపాతం, భూగర్భ జలాలు, తాగు నీటి సరఫరా, నిర్వహణా ప్రణాళిక, జలధార-జలహారతి కార్యక్రమాల అమలుపై సీఎం దిశానిర్దేశం చేశారు. పోలవరం ప్రాజెక్టులో నిన్నటి వరకూ 89.9 శాతం మేర సివిల్ పనులు పూర్తైనట్టు అధికారులు తెలిపారు. పోలవరం ఎడమ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి అవుతున్నట్టు సీఎంకు జలవనరుల శాఖ అధికారులు



వెల్లడించారు. ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్-1, గ్యాప్-2లో పనులు శరవేగంగా చేపట్టినట్టు తెలిపారు. డ్యామ్ సైట్ వద్ద రోడ్ల లాంటి మౌలిక వసతుల పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. ప్రాజెక్టు సమీపంలోని గండి పోచమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ స్థానికుల సెంటిమెంట్‌ను కాపాడేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. ఇటీవల కాలంలో 14 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహాలు వచ్చినా పనులకు ఇబ్బంది లేకుండా కొనసాగించినట్టు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి అధికారులు తెలియజేశారు. ఈ సమీక్షకు మంత్రి నిమ్మల రామానాయుడు, జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సంపాదకీయం

## ఆపరేషన్ సింధూర్ తర్వాత...
## తొలిసారి నోరు విప్పిన దోవల్..!

**పాక్‌కు దిమ్మతిరిగే వార్నింగ్!**

ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తొలిసారి కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశ సహనం, ఉదారతను బలహీనతగా భావించొద్దని స్పష్టం చేశారు. అవసరమైతే ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉంటుందని, గట్టిగా దెబ్బకొట్టగల సామర్థ్యం దేశానికి ఉందని ఆయన వ్యాఖ్యానించారు. డిస్కవరీ రూపొందించిన 'డీక్లాసిఫైడ్: ఆపరేషన్ సింధూర్' డాక్యుమెంటరీ సిరీస్‌లో దోవల్ ఈ విషయాలను వెల్లడించారు. ఆపరేషన్ సింధూర్ ప్రధాన లక్ష్యం శత్రు ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడమేనని అజిత్ దోవల్



స్పష్టం చేశారు. ముఖ్యంగా పహల్గామ్ ఉగ్రదాడికి బాధ్యులైన ఉగ్రవాదుల స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు వివరించారు. భారత్ తన సహనాన్ని ఎవరూ బలహీనతగా అర్థం చేసుకోకూడదన్న సందేశాన్ని ఈ ఆపరేషన్ ద్వారా ప్రపంచానికి స్పష్టంగా ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు.

**పహల్గామ్ దాడికి ప్రతీకారంగా..** 2025 ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి ప్రతీకారంగా మే 7న ఉదయం భారత్ 'ఆపరేషన్ సింధూర్'ను ప్రారంభించింది. పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతాల్లోని పలు ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం కచ్చితమైన దాడులు నిర్వహించింది. ఆ తర్వాత పాకిస్థాన్ నుంచి దాడులు జరగడంతో భారత్ ప్రతీకార చర్యలను కొనసాగించింది. అణ్వాయుధ దేశాలైన భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. దాదాపు 88 గంటల పాటు సాగిన ఈ సైనిక ఘర్షణ మే 10న ఇరుపక్షాల మధ్య కాల్పుల విరమణకు అంగీకారం కుదరడంతో ముగిసింది.

**డాక్యుమెంటరీలో కీలక విషయాలు..** రెండు భాగాలుగా రూపొందించిన 'డీక్లాసిఫైడ్ ఆపరేషన్ సింధూర్'లో భారత సైనిక, జాతీయ భద్రతా వ్యవస్థకు చెందిన కీలక వ్యక్తులు ఆపరేషన్‌కు సంబంధించిన నిర్ణయాలు, వ్యూహాలు, పరిణామాలపై మాట్లాడనున్నారు. సైనిక చర్య వెనుక ఉన్న నిర్ణయ ప్రక్రియ, జాతీయ భద్రతా నాయకత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను అజిత్ దోవల్ ఇందులో వివరించనున్నారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత దోవల్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. భారత్ ఇకపై ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తే లేదన్న కఠిన వైఖరిని ఈ వ్యాఖ్యలు మరోసారి స్పష్టం చేస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఏ ప్రభుత్వ పథకంలో..
## అత్యధిక వడ్డీ రేటు ఉంది?

**మీరు 1.5 లక్షలు జమ చేస్తే ఏడాదికి ఎంత?**

షేర్ మార్కెట్‌లోని తీవ్రమైన అస్థిరత మధ్య మీరు మంచి హామీతో కూడిన రాబడిని పొందాలనుకుంటే, ప్రస్తుతం ప్రభుత్వ పథకాలు పెట్టుబడి పెట్టడానికి ఉత్తమమైన మార్గం. మీరు దేశంలోని చిన్న పొదుపు పథకాలలో పెట్టుబడి పెట్టాలనుకుంటే, మీకు చాలా ఆప్షన్లు ఉన్నాయి. అలాంటప్పుడు మీరు 1.5 లక్షల రూపాయలు పెడితే ఏ ప్రభుత్వ పథకంలో మీకు అత్యధిక రాబడి లభిస్తుంది?



ప్రభుత్వ పథకాల వల్ల ప్రయోజనాలు ఉన్నప్పటికీ, మీరు ఒక విషయం తెలుసుకోవాలి. మీరు ప్రభుత్వ చిన్న పొదుపు పథకాలలో పెట్టుబడి పెట్టాలనుకుంటే PPF, SCSS, సుకన్య సమృద్ధి యోజనతో పాటు ఇంకా అనేక గొప్ప పథకాలు ఉన్నాయి. కానీ మీరు డబ్బు విత్‌డ్రా చేసుకునే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని పెట్టుబడి పెట్టాలి. ఆ సందర్భంలో వేర్వేరు పథకాలకు వేర్వేరు వడ్డీ రేట్లు ఉంటాయి.

**ప్రభుత్వ చిన్న పొదుపు పథకాలలో ఏ పథకంలో అధిక వడ్డీ రేటు ఉంది?..** ఈ పథకాలలో సుకన్య సమృద్ధి యోజన పేరు అగ్రస్థానంలో ఉంది. దీనిలో మీకు 8.2 శాతం వడ్డీ లభిస్తుంది. ఇది కాకుండా, సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ కూడా ఉంది. దీనిలో కూడా మీకు అంతే వడ్డీ లభిస్తుంది. కానీ ఇందులో మీకు ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ వస్తుంది. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (ప్రాఫ్)లో సంవత్సరానికి 7.1 శాతం వడ్డీ రేటు ఉంది.

**కుమార్తెల కోసం సుకన్య సమృద్ధి యోజన:** మీరు మీ కుమార్తె ఆర్థిక భవిష్యత్తును సురక్షితం చేయాలనుకుంటే సుకన్య సమృద్ధి యోజన ఉత్తమమైన ఎంపిక కావచ్చు. మీ కుమార్తె వయస్సు 10 సంవత్సరాల కంటే తక్కువ ఉంటే మీరు ఈ పథకంలో పెట్టుబడి పెట్టవచ్చు. ఇక్కడ మీరు సంవత్సరానికి రూ. 250 నుండి ప్రారంభించి రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. గరిష్టంగా 21 సంవత్సరాల కాలపరిమితి ఉంది. అయితే, మీరు ఇక్కడ 15 సంవత్సరాల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. నిబంధనల ప్రకారం, మీరు కోరుకుంటే దీని నుండి డబ్బును విత్‌డ్రా కూడా చేసుకోవచ్చు. మీరు ఈ డబ్బును మీ కుమార్తె చదువు కోసం విత్‌డ్రా చేసుకోవచ్చు.

**దీర్ఘకాలిక పెట్టుబడికి పీపీఎఫ్ ఉత్తమమైన ఎంపిక:** మీకు ఇప్పుడు పీపీఎఫ్‌లో 7.1 శాతం వడ్డీ లభిస్తుంది. ప్రభుత్వం దీనికి 15 సంవత్సరాల కాలపరిమితిని నిర్దేశించింది. ఈ పథకంలో మీరు సంవత్సరానికి కనీసం 500 రూపాయలు ఉంచాలి. ఇందులో డిపాజిటర్ గరిష్టంగా 1.5 లక్షల రూపాయల వరకు ఉంచవచ్చు. ఇందులో రుణాలు, ఉపసంహరణలకు సౌకర్యాలు ఉన్నాయి. మీరు కోరుకుంటే ఈ కాలపరిమితిని మరో 5 సంవత్సరాల వరకు పొడిగించుకోవచ్చు. వయోవృద్ధుల పొదుపు పథకంలో సుకన్య సమృద్ధి లాగా మీకు 8.2 శాతం వడ్డీ లభిస్తుంది. దీనిని ప్రభుత్వం కేవలం వయోవృద్ధుల కోసం మాత్రమే తీసుకువచ్చింది. అయితే ఈ పథకంలో మీరు 30 లక్షల రూపాయలకు మించి ఉంచలేరు. దీని కాలపరిమితి 5 సంవత్సరాలు. త్రైమాసిక ప్రాతిపదికన వడ్డీని అందిస్తుంది. మీరు ఇందులో 10 లక్షల రూపాయలు ఉంచితే, అది మీకు సంవత్సరానికి 82,000 రూపాయల వడ్డీని ఇస్తుంది.

**1.5 లక్షల రూపాయలు పెట్టుబడి పెడితే ఎక్కువ ఎక్కడ పొందవచ్చు?..** మీరు సంవత్సరానికి రూ. 1.5 లక్షలను 7.1 శాతం వడ్డీకి పొదుపు చేస్తే, మీకు రూ. 10,650 లభిస్తాయి. అదే సందర్భంలో సుకన్య సమృద్ధి యోజన, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ మీకు సంవత్సరానికి 8.2 శాతం వడ్డీగా రూ. 12,300 అందిస్తాయి. అయితే, మీరు పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజనలో డబ్బును ఎక్కువ కాలం ఉంచితే మీకు చక్రవడ్డీ లభిస్తుంది. అయితే, ఏదైనా చిన్న పొదుపు పథకంలో పెట్టుబడి పెట్టే ముందు దాని ప్రస్తుత వడ్డీని తనిఖీ చేసుకోండి.

APTEL 2022 / 16169
పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

### చింతమాను హుసేన్ సా కుటుంబానికి
## అండగా ఉంటాం : బిసి రాజారెడ్డి

**బనగానపల్లె ఆగస్టు 14 పల్లె సాక్షి :** బనగానపల్లె మండలం టంగుటూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త చింతమాను హుసేన్ సా కుటుంబానికి అన్ని విధాల



అండగా ఉంటామని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ అరుణ భారతి సాహితి సంస్థ అధ్యక్షులు బిసి రాజారెడ్డి అన్నారు. టంగుటూరు గ్రామంలోని ఓ వివాహ కార్యక్రమానికి హాజరైన బిసి రాజారెడ్డి తిరిగి వస్తుండగా వయోభారం వల్ల అనారోగ్యంతో బాధపడుతున్న హుస్సేన్ సా గురించి తెలియడంతో ఆయన ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం అందించారు. భవిష్యత్తులో కూడా ఆయనకు అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శివ పుల్లారెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి , రంగస్వామి రెడ్డి, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఇలా అయితే రోడ్లు..
## ఎలా బాగుపడతాయి

**బెల్లంకొండ ఆగస్టు 14,పల్లె సాక్షి,** మండల కేంద్రంలో కొత్తపాలెం గ్రామానికి వెళ్లే రహదారి రోజురోజుకు అధ్వానంగా మారుతుందని మండల కేంద్ర వాసులు ఆవేదన



వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయ క్షేత్రాలకు నూతన విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేస్తున్న క్రమంలో విద్యుత్ స్తంభాలను ట్రాక్టర్ తో రోడ్లపై లాక్కొని వెళ్లడం ఇందుకు నిదర్శనమని చెబుతున్నారు.బెల్లంకొండ విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి కొత్తపాలెం గ్రామానికి వెళ్లే మార్గంలో విద్యుత్ స్తంభాలను ఇలా రోడ్లపై లాక్కొని వెళ్లడంతో రహదారి దెబ్బతింటుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఈ మార్గంలో భారీ మట్టి లారీలు రాకపోకలు సాగిస్తున్నడంతో రహదారి గుల్లవుతుందని పేర్కొన్నారు. దీనికి తోడు విద్యుత్ స్తంభాలను రోడ్లపై లాక్కొని వెళ్లడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి పరిస్థితిపై ఆర్ అండ్ బి అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### జాతీయోత్సాహంతో...
## ముస్తాబైన మదనపల్లి

**80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం**

**రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ**

**శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, స్టాళ్లతో వైభవంగా వేడుకలు**

**మదనపల్లి, ఆగస్టు 14(పల్లె సాక్షి )** అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లిలో 80వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని



ఏ ం ా ్ ట ్ల వ్రా ర్త య్యా య ని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ తెలిపారు. ఈ నెల 15వ తేదీ శనివారం ఉదయం బీటి కళాశాల పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ సమైక్యత, దేశభక్తి స్ఫూర్తి ప్రతిబింబించేలా ఘనంగా వేడుకలు నిర్వహించను న్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేడుకలకు రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడల శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉదయం 9.00 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించను న్నారు. పరేడ్, పోలీసు గౌరవ వందనం, స్వాతంత్ర సమరయోధుల సన్మానం, ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ శాఖల స్టాళ్లు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. జిల్లా అధికారులు పరేడ్ గ్రౌండ్‌ను పండుగ వాతావరణంలో అలంకరించి, ప్రజలు సౌకర్యవంతంగా వేడుకలను వీక్షించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**వేడుకల కార్యక్రమ వివరాలు...**

ఉదయం 8.50 గంటలకు – జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాక, పరేడ్ ద్వారా జనరల్ సెల్యూట్
8.53 గంటలకు – కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ రాక, జనరల్ సెల్యూట్
8.55 గంటలకు – ముఖ్య అతిథి రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాక
9.00 గంటలకు – జాతీయ పతాకావిష్కరణ
9.05 గంటలకు – పోలీసు గౌరవ వందనం స్వీకరణ, కవాతు పరిశీలన
9.15 గంటలకు మంత్రివర్యుల సందేశం
10.05 గంటలకు – స్వాతంత్ర సమరయోధుల సన్మానం
10.15 గంటలకు – ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన
10.30 గంటలకు – సాంస్కృతిక కార్యక్రమాలు
11.25 గంటలకు – ఉద్యోగులకు ఉత్తమ సేవా సర్టిఫికెట్ల ప్రదానం
12.05 గంటలకు – వివిధ శాఖల స్టాళ్ల సందర్శన
12.15 గంటలకు – జాతీయ గీతంతో కార్యక్రమం ముగింపు

ఈ మహోత్సవంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, విద్యార్థులు, పాత్రికేయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో హెచ్.ఐ.వి పరీక్షలు

### ఉచితంగా అందుబాటులో ఉన్నాయి

**బనగానపల్లె ఆగస్టు 14 పల్లె సాక్షి :** బనగానపల్లె మండలం బేతంచర్లమండలం.ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో ఏపీ సాక్స్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఙ×ూనూ ూజుఙ ఆద్వర్యంలో హెచ్ఐవి/ఎయిడ్స్ సుఖ వ్యాధుల లపై అవగాహన కార్యక్రమంలో జూఔ సి రాజశేఖర్ రెడ్డిమాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాధి పట్ల యువత కు హెచ్.ఐ.వి పట్ల అవగాహన కలిగి ఉండడం వల్ల హెచ్.ఐ.వి కి గురికాకుండా చూసుకోవచ్చని, చికిత్స కన్నా నివారణ మంచిదనితెలిపారు.హెచ్.ఐ.వి కేవలం అసురక్షిత లైంగిక సంబంధాలు , హెచ్.ఐ.వి ఉన్న గర్భిణీ నుండి పుట్టబోయే బిడ్డకు, హెచ్ఐవితో కలుషితమైన సూదులు సిరంజీలు, పరీక్షింపబడని రక్తము ద్వారా మాత్రమే సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రులలో హెచ్.ఐ.వి పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని అలాగే పరీక్షలు చేయించుకున్న వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అదేవిదంగా, హెచ్.ఐ.వి. ఉంది అని నిర్ధారణ అయితే జిల్లా వ్యాప్తంగా ఉన్నాూ=ు కేంద్రాలు, లింక్ ాూ=ు కేంద్రాల ద్వారా ఉచితంగా ాూ=ు మందులు అందుబాటులో ఉన్నాయని, మందులు వాడుతూ, వైద్యుల సలహాలుపాటించినట్లయితే ఎటువంటి ఆరోగ్య పరమైన ఇబ్బందులు లేకుండా జీవితం కొనసాగించవచ్చు అని తెలియచేసారు. హెచ్.ఐ.వి. ఉందనే కారణంతో వివక్ష చూపకూడదు అని, అది హెచ్.ఐ.వి..ఎయిడ్స్ చట్టం.2017 ప్రకారం శిక్షార్హమైన నేరమని తెలియచేసారు. హెచ్.ఐ.వి. పట్ల ఎటువంటి సందేహాలు/ అనుమానాలు ఉన్నా జాతీయ



హెల్ప్ లైన్ 1097 కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని తెలియచేసారు. కండోమ్ బాక్సు ఇబ్బందులు గురించి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం ఉమ్మడి కర్నూల్ జిల్లాలో గ్రామాల్లో అవగహన సదస్సులు సేవలు అందించడం జరుగుతుంది. ముఖ్యముగా యువత, మహిళలు, పొదుపు సంఘాలు, కార్మికులు , గ్రామప్రజలనుభాగస్వాములు చెయ్యాలి అని చేప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# దళితులకు స్వాతంత్ర్యం ఎక్కడ?

### 80 ఏళ్ల స్వాతంత్ర్యంలోనూ మాదిగలకు స్వేచ్ఛ, సమానత్వం, రాజకీయ ప్రాతినిధ్యం అందడం లేదని ఎమ్మార్పీఎస్ ఆవేదన

**పెద్దకడబూరు,14 (పల్లెసాక్షి ):** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ పెద్దకడబూరు మండలంలోని మాదిగలకు సామాజిక సమానత్వం, రాజకీయ స్వేచ్ఛ, తగిన రాజకీయ ప్రాతినిధ్యం ఇంకా అందడం లేదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బింగం, రాజు మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రం పెద్దకడబూరులో ఆయన మాట్లాడుతూ.. మండలంలో గణనీయమైన ఓటు శక్తి కలిగిన మాదిగలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ అవకాశాలు కల్పించకుండా ప్రధాన రాజకీయ పార్టీలు అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. టీడీపీ, వైఎస్సార్‌సీపీలు మాదిగలను రాజకీయంగా ఎదగనీయకుండా అడ్డుకుంటున్నాయని, అందుకు మండలస్థాయిలో ఆయా పార్టీల్లో కనిపిస్తున్న రాజకీయ పరిస్థితులే ఉదాహరణలని పేర్కొన్నారు. మాదిగలను ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకుగా,పార్టీ కార్యక్రమాల్లో కార్యకర్తలుగా ఉపయోగించుకుంటూ, నిర్ణయాధికారం మరియు నాయకత్వ పదవుల విషయంలో మాత్రం తగిన అవకాశాలు ఇవ్వడం లేదనిఆ,యనవిమర్శించారు. మేజర్ పంచాయతీల్లో మాదిగలకు గణనీయమైన ఓట్లు ఉన్నప్పటికీ,పోటీ చేసే అవకాశాలు, రాజకీయ పదవులు, నాయకత్వ బాధ్యతలు దక్కకపోవడం బాధాకరమన్నారు. “ఓట్లు మావి.. రాజకీయ అధికారాలు మాత్రం ఇతరులకా?” అని ప్రశ్నించిన ఆయన, మాదిగలకు కేవలం పార్టీ సేవలు చేయించే విధానం కాకుండా నిర్ణయాలు తీసుకునే స్థాయిలో రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.మండలంలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు వంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు బాధితులకు అండగా నిలిచి చట్టపరమైన న్యాయం అందించాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టాల అమలులో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండకూడదని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్ హక్కులు దళితుల



రాజకీయ సాధికారతకు పునాది అని,రిజర్వేషన్ స్థానాల్లో కూడా మాదిగలకు సముచిత అవకాశాలు దక్కేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు.నిధుల వినియోగంలో పారదర్శకత కావాలి మాదిగ కాలనీల అభివృద్ధికి కేటాయిస్తున్న నిధులు ఎక్కడ, ఎలా ఖర్చు చేస్తున్నారనే విషయంపై ప్రజలకు స్పష్టత ఉండాలని బింగం యేసు రాజు మాదిగ అన్నారు. మాదిగల అభివృద్ధికి కేటాయించిన నిధులు ఇతర ప్రాంతాలకు మళ్లకుండా సామాజిక ఆడిట్, ప్రజా పర్యవేక్షణ ఉండాలని డిమాండ్ చేశారు. మేజర్ పంచాయతీల్లో మాదిగ కాలనీలకు అవసరమైన మౌలిక వసతులు, ప్రభుత్వ సేవలు, కార్యాలయాలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.మాదిగ యువత రాజకీయ చైతన్యంతో ముందుకు రావాలి విద్య, ఉద్యోగం,ఉపాధి,రాజకీయ అవకాశాలు అందక మాదిగ యువత తమ విలువైన సమయం శక్తి, సామర్థ్యాలను ఇతరుల రాజకీయ ఎదుగుదలకు ఉపయోగిస్తున్న పరిస్థితిని మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మాదిగలు ఎవరి బానిసలు కారు..రాజ్యాంగం కల్పించిన హక్కులతో గౌరవంగా జీవించే సమాన పౌరులు అని ఆయన పేర్కొన్నారు. మాదిగ యువత విద్య,ఉద్యోగం,ఉపాధితో పాటు రాజకీయ చైతన్యం పెంపొందించుకుని సంఘటితంగా ఒక వేదికపైకి వచ్చి తమ హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. “స్వాతంత్ర్యం అంటే కేవలం జెండా ఎగరేయడం కాదు.. స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం,సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం ప్రతి వర్గానికీ అందినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం” అని బింగం యేసు రాజు మాదిగ అన్నారు.మాదిగలకు జనాభా ప్రాతిపదికన తగిన రాజకీయ ప్రాతినిధ్యం, విద్య,ఉద్యోగ,ఉపాధి అవకాశాలు, కాలనీల అభివృద్ధి,రాజ్యాంగ హక్కుల రక్షణ కల్పించేందుకు అన్ని రాజకీయ పార్టీలు స్పష్టమైన వైఖరి ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

### చదువుకు పేదరికం అడ్డు కాకూడదు అదే
## కూటమి ప్రభుత్వ ధ్యేయం

**మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను ప్రారంభించిన రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**రాయచోటి, ఆగస్టు 14(పల్లె సాక్షి )** కూటమి ప్రభుత్వంలో... రాయచోటి విద్యా చరిత్రలో సువర్ణ అధ్యాయం ప్రారంభమైనదని రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటిలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతి బాపూలే ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ గురుకుల పాఠశాల (బాలురు) ను రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారం భించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడు తూ... “రాయచోటి ప్రా ంతం కరువుతో ఎన్నో దశాబ్దాలుగా వెనుకబ డింది. అభివృద్ధికి విద్యే శాశ్వత పరిష్కారం అనే నమ్మకంతో ఈ ప్రాంత పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే సం కల్పంతో గురుకుల పాఠశాల కోసం కృషి చేశాం. రాష్ట్రంలో మంజూరైన 10 మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఒకటి రాయచోటికి రావడం మన నియోజకవర్గానికి గొప్ప గౌరవం.” అని పేర్కొన్నారు. రాయచోటి నియోజకవర్గంలో విద్యారంగానికి మరో చారిత్రాత్మక మైలురాయి చేరిందన్నారు. ఈ గురుకుల పాఠశాలలో బిసి విద్యార్థులు 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు పూర్తిగా ఉచిత విద్య, వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు మరియు ఆధునిక విద్యా సౌకర్యాలు పొందే అవకాశం కల్పించబడిందన్నారు.

# ప్రతి ఇంటి దగ్గర మొక్కలు నాటి ఆరోగ్యాన్ని కాపాడుకోండి

### ఎంపీడీవో ప్రభావతి దేవి, ఎంపీపీ శ్రీవిద్య, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి

### మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకుందాం

**పెద్దకడబూరు,ఆగస్టు 14(పల్లె సాక్షి )** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రతి ఇంటి వద్ద, పొలాల వద్ద మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని మన ఆరోగ్యాలను కాపాడుకోవాలని మండల కేంద్రమైన పెద్దకడబూరు లోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో ప్రభావతి దేవి, ఎంపీపీ శ్రీవిద్య, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రజలకు మొక్కలను పంపిణీ చేసి, వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మొక్కలను మనం సంరక్షిస్తే..మొక్కలు మనల్ని సంరక్షిస్తాయి. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి, అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు బాధ్యతగా సంరక్షించాలి.ప్రతి రైతు తన పొలంలో అవకాశం ఉన్న చోట చెట్లు నాటాలి” అని ఆయన సూచించారు.రైతులు ముఖ్యంగా పొలాల గట్ల వెంట,ఇంటి పరిసరాల్లో, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన



పర్యావరణాన్ని అందించవచ్చని ప్రతి ఇంటికి మొక్కల పంపిణీ చేసి మన చుట్టూ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటడంతో పాటు ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేశారు. ఇంటి వద్ద,పొలం వద్ద చెట్లు నాటడం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.మొక్కలు నాటడమే కాకుండా వాటికి క్రమం తప్పకుండా నీరు పోసి,సంరక్షించాలని ప్రజలకు తెలిపారు. వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు.“ఒక్క మొక్క. ఒక కుటుంబానికి నీడ,ఒక గ్రామానికి పచ్చదనం,భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవనం” అనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీవో చంద్రశేఖర్,ఈసీ ఖాదర్ బాషా,పంచాయతీ సెక్రెటరీ మంజునాథ్,ఫీల్డ్ అసిస్టెంట్ మంచోది రామన్న, స్వచ్ఛభారత్ అధికారి సిబ్బంది సి. నారాయణ,మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

# విస్తృతంగా మొక్కలు నాటండి..
# పర్యావరణాన్ని పరిరక్షించండి

**ప్రతి ఇంటికి ఒక మొక్క.. ప్రతి ఎకరానికి ఒక చెట్టు... మొక్కలను సంరక్షిస్తే.. అవే మనల్ని సంరక్షిస్తాయి**

**టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి**

**ఎంపీడీఓ ప్రభావతి దేవి, ఏపీ చంద్రశేఖర్,ఈసీ ఖాదర్ బాషా**

**పెద్దకడబూరు ఆగష్టు 14(పల్లెసాక్షి):**







పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రతి ఇంటి వద్ద, పొలాల వద్ద,ఖాళీ ప్రదేశాల్లో విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎంపీడీఓ ప్రభావతి దేవి,టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.మండల కేంద్రమైన పెద్దకడబూరులో "ప్రతి ఇంటికి ఒక మొక్క.. ప్రతి ఎకరానికి ఒక చెట్టు" అనే లక్ష్యంతో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు.అనంతరం ప్రజలకు మొక్కలను పంపిణీ చేసి,వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెట్లు మన జీవనానికి ఎంతో అవసరమని,పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.విస్తృతంగా చెట్లు పెంచడం ద్వారా స్వచ్ఛమైన గాలి లభించడంతో పాటు పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని,భూగర్భ జలాల పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు.పచ్చదనం పెరిగితే వాతావరణ సమతుల్యత మెరుగుపడి, వర్షపాతం పరిస్థితులు కూడా మెరుగుపడే అవకాశం ఉంటుందని అన్నారు. "మొక్కలను మనం సంరక్షిస్తే.. మొక్కలు మనల్ని సంరక్షిస్తాయి.ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి,అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు బాధ్యతగా సంరక్షించాలి.ప్రతి రైతు తన పొలంలో అవకాశం ఉన్న చోట చెట్లు నాటాలి" అని ఆయన సూచించారు.రైతులు ముఖ్యంగా పొలాల గట్ల వెంట,ఇంటి పరిసరాల్లో,ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు.పచ్చదనం పెంపు కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.ప్రతి ఇంటికి మొక్కల పంపిణీ పెద్దకడబూరు మండలంలోని బీసీ కాలనీ,చౌడేశ్వరి ఆలయ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటడంతో పాటు ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేశారు. ఇంటి వద్ద,పొలం వద్ద చెట్లు నాటడం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.మొక్కలు నాటడమే కాకుండా వాటికి క్రమం తప్పకుండా నీరు పోసి,సంరక్షించాలని ప్రజలకు సూచించారు.ఏపీఓ,చంద్రశేఖర్ ఇంజనీర్,ఫీల్డ్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఈ మొక్కలు నాటే కార్యక్రమం వీజీ రామ్ రాంజీ పథకం ఏపీఓ చంద్రశేఖర్,ఇంజనీర్ ఖాదర్ బాషా,ఫీల్డ్ అసిస్టెంట్ ఎం.రామన్న,పంచాయతీ సెక్రెటరీ మంజునాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.వారి ఆధ్వర్యంలో అధికారులు,సిబ్బంది,స్థానిక ప్రజలు కార్యక్రమంలో పాల్గొని వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు."ఒక్క మొక్క. ఒక కుటుంబానికి నీడ, ఒక గ్రామానికి పచ్చదనం,భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవనం" అనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి,వాటిని సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం సొసైటీ చైర్మన్ మీసేవ తలారి ఆంజనేయులు, ఏవో కౌసల్య,డి.మల్లికార్జున చిన్నతుంబలం టిడిపి సీనియర్ నాయకులు వీరేష్ గౌడ్,డీలర్ ఆశన్న,డీలర్ ఇమ్మానుయేలు,జె.ఆదాము స్వచ్ఛభారత్ సిబ్బంది నారాయణ, పారిశుద్ధ్య కార్మికుల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కోసిగిలో (ఫోర్)వీల్ టాక్సి
# డ్రైవర్లు నిరసన..

**పెరిగిన డీజిల్,పెట్రోల్ ధరలను పెంచి టాక్సీ ట్రావెల్స్ డ్రైవర్లు కు**

**తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆందోళనలు (నిరసనలు) వ్యక్తం**

**కోసిగి టుడే ( పల్లె సాక్షి) ఆగస్టు 14 :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకాలు పెట్టడం వలన దీనితోపాటు మళ్లీ మా పై భారం పెట్రోల్ డీజిల్ భారీగా 8 రూపాయలు



పెరగడం మా వాహనాలపై ఇన్సూరెన్స్ రోడ్ టాక్స్ లు పెంచడం దానితో పాటు బాడుగలు లేక ఇన్సూరెన్స్ రోడ్ టాక్స్ లు కట్టలేని స్థితిలో ప్రైవేటు వాహనదారుల పై (దెబ్బ) దీని వల్ల గ్రామీణ పట్టణ ప్రాంతాలలో తిరిగే ప్రైవేటు టూర్ అండ్ ట్రావెల్స్ టాక్సీ డ్రైవర్లు బాడుగలు లేక కోసిగి మండలం లో దాదాపుగా 30 శాతం ( ఓన్ కం డ్రైవర్ల )కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మా కుటుంబ జీవితాలను దృష్టిలో ఉంచుకొని తగిన న్యాయం చేయాలని మా డ్రైవర్లకు ఇన్సూరెన్స్ బీమా పథకాలు వచ్చేలా ప్రణాళికలు చేయాలని డ్రైవర్లకు తగిన గౌరవం ఇవ్వాలని డ్రైవర్లను చులకన చూడకుండా మాకు ప్రత్యేక చట్టం తేవాలని కోరుకుంటున్నారు. ఫోర్ వీలర్ అసోసియేషన్ నాయకులు గోరవ ఈరన్న,షణ్ముఖ ,ఉప్పర కృష్ణ .ఉప్పర లక్ష్మన్న ఉప్పర యువరాజ్ +.సురేష్. రాజు మనోహర్ బీమా తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల భారీ ర్యాలీ

**ఉయ్యాలవాడ, ఆగస్టు 14:( టుడే పల్లె సాక్షి)** 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



విద్యార్థులతో కలిసి అధికారులు శుక్రవారం భారీ ర్యాలీ చేపట్టారు. తహసిల్దార్ ప్రసాద్ బాబు, ఎంపీడీవో నాగలక్ష్మమ్మ, ప్రిన్సిపల్ శ్రీనివాసులు రెడ్డి, ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ లతో పాటు విద్యార్థులు జాతీయ జెండాను చేత పట్టుకుని మోడల్ స్కూల్ నుండి ప్రధాన వీధుల గుండా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగురవేయాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ వెంకటయ్య, పీఈటి ప్రతాప్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, అధ్యాపక బృందం, ఉపాధ్యాయులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం...

**ప్రజలకు అవగాహన కల్పిద్దాం**

**ఉయ్యాలవాడ, ఆగస్టు 14:(టుడే పల్లె సాక్షి)** : ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదిద్దామని, తర్వాత ప్రజలకు అవగాహన కల్పిద్దామని ఎంపీడీవో



నాగలక్ష్మమ్మ తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్లాస్టిక్ నిర్మూలన అవగాహనపై పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు రెండవ రోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించేలా దుకాణాలు, గృహాలకు వద్దకు వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్ వాడకం ద్వారా మనుషులతో పాటు పశువులకు కూడా హాని కలుగుతుందన్నారు. ప్లాస్టిక్ వస్తువుల్లో వేడివేడి ఆహారాన్ని ఉంచడం ద్వారా ఆహారం విషపూరితమవుతుందన్నారు. భవిష్యత్తులో క్యాన్సర్ కు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. కార్యక్రమంలో పిఆర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు వెంకటయ్య, ఫణీత్ కృష్ణ, ఏపిఓ హరికృష్ణ, మండల కోఆర్డినేటర్ రమణారెడ్డి, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ఉయ్యాలవాడ, ఆగస్టు 14:( టుడే పల్లె సాక్షి)** : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ వీరప్రతాప్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉయ్యాలవాడ మోడల్ స్కూల్ లో పిజిటి గణితం, టీజీటీ తెలుగు, మాయలూరు, కొండుపల్లె ఉన్నత పాఠశాలల్లో, పెద్దయమ్మనూరు ఎంపీయుపీ, ఇంజెడు, తుడుమలదిన్నె, ఆర్.జంబులదిన్నె ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అలాగే ఉయ్యాలవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషియల్, హిందీ, హరివరం ఉన్నత పాఠశాలలో హిందీ, కొండుపల్లె ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఎస్ఏ పోస్టు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు విద్యార్హత, అనుభవం ఇతర ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వీరికి ఒక్క పిరియడ్ కు రూ. 250ల చొప్పున నెలకు గరిష్టంగా 48 పీరియడ్లకు రూ. 12,000లు గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నియామకాలు కేవలం తాత్కాలికమైనవని స్పష్టం చేశారు.

## పెద్ద కడుబూరులో గ్రామ దేవతలకు
# ప్రత్యేక పూజలు...

**గ్రామానివాసి కరణం కృష్ణమూర్తి రావు కుటుంబ సభ్యులు**

**ఆలయ పూజారి విశ్వ బ్రాహ్మణ నరసింహాచారి**

**పెద్దకడబూరు ఆగష్టు 14 (పల్లెసాక్షి):** పరాభవ నామ సంవత్సరం శ్రావణమాసం శుక్లపక్షం విదియ శుక్రవారం రోజు పెద్ద కడుబూరు గ్రామ దేవతలు.శ్రీ శ్రీ మారెమ్మ



అవ్వ.సుంకులమ్మ దేవి.చిన్న లక్ష్మమ్మ దేవి పెద్ద లక్ష్మమ్మ దేవికి మాజీ విఆర్ఓ కరణం కృష్ణమూర్తి రావు కుటుంబ సభ్యులు అమ్మవారులకు పట్టు శారీలు ఒడిబియ్యము సమర్పించారు.శ్రీ శ్రీ పెద్ద లక్ష్మమ్మ దేవికి చిన్న లక్ష్మమ్మ దేవికి ఆలయ పూజారి విశ్వబ్రాహ్మణ నరసింహాచారి అమ్మవారు లకు జలాభిషేకము వస్త్ర అలంకరణ కుంకుమార్చన గావించి ధూప దీప నైవేద్యంలో సమర్పించి అమ్మవారు లకు ప్రత్యేక పూజలు చేసి కరణం అరుణ కృష్ణమూర్తి రావు జానకి వేణుగోపాలరావు మనీ రామ్మూర్తి రావు మమత రఘునాథరావు లకు అమ్మవారి ఆలయ పూజారి విశ్వబ్రాహ్మణ నరసింహాచారి ఫల తాంబూలాలను కరణం కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదములు అందించడం జరిగింది.

## ఐఎఫ్ డబ్ల్యూజె జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర మెంబర్‌గా
# ఎస్.షర్ఫద్దీన్ అలి ఎంపిక

**పి.రామకృష్ణ (రాష్ట్ర అధ్యక్షులు)**

**పాములపాడు,పల్లె సాక్షి (ఆగస్టు-14)** మండలానికి చెందిన ఎస్.షర్ఫద్దీన్ అలి నీ (ఐఎఫ్ డబ్ల్యూ జె) ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ మెంబర్ గా ఎంపిక చేసినట్లు




రాష్ట్ర అధ్యక్షులు పి.రామకృష్ణ తెలియజేశారు.ఈ సందర్భంగా ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ శాఖ రాష్ట్ర అధ్యక్షుడు పి.రామకృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల కోసం మేము గత 50 సంవత్సరాల నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై నిరంతరము పోరాడుతున్నామన్నారు. ఈ పోరాటాల ద్వారానే గతంలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, రైల్వే పాసులు, ఇంటి స్థలాలు, కార్పొరేట్ విద్యా సంస్థలలో 50% ఫీజు రాయితీలు తదితరుల వాటిని సాధించడం జరిగిందన్నారు. ఇందులో కొన్నింటిని గత 12 సంవత్సరాలుగా ప్రక్కన పెట్టిన ప్రభుత్వాలపై నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు. 50 సంవత్సరాలు నిండిన జర్నలిస్టులందరికీ తమిళనాడు రాష్ట్రం మాదిరిగా నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, ఇంటి స్థలాలు ఇచ్చి, ఇండ్లు కట్టించి ఇవ్వాలని, రైల్వే పాసులు కూడా మంజూరు చేయాలని, విలేకరుల సంక్షేమానికి కృషి చేయాలని, ప్రెస్ క్లబ్ ల ఏర్పాటుకు సహకారం అందించాలని, విలేకరులకు రక్షణ కల్పించాలని, వారి పిల్లలకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలని, తదితర సమస్యలపై అలుపులేని పోరాటం చేస్తున్నామని తెలిపారు.ఇంకా ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి మా (ఐఎఫ్ డబ్ల్యూజె) జర్నలిస్టు యూనియన్ లో రాష్ట్ర కమిటీ సభ్యులుగా తుపాకుల రమేష్, జి.ప్రవీణ్ కుమార్, ఎం.వెంకట రమేష్ , భావన వినోద్ కుమార్, జి.గోవిందు, కలబండి.మోషే, మాడుగుల.రాము గౌడ్, కే.నాగన్న, బి.స్వాములు, షేక్.మహబూబ్ బాషా, బలరాం, సి.వెంకట శివుడు, కే.నాగస్వామి నాయక్, కే.అంకన్న, ఆర్.మురళీమోహన్, శ్రీనివాసులు, రాఘవేంద్ర, తదితరులు ఎంపిక కావడం జరిగిందనీ రాష్ట్ర అధ్యక్షులు పి.రామకృష్ణ తెలిపారు.

# తిరంగా యాత్రలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం

**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత ...గ్రామంలో ప్రతి ఇంటికి ఒక చెట్టు నాటాలి**

**టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున ...టీడీపీ సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్న**

**పెద్దకడబూరు ఆగష్టు 14 (పల్లెసాక్షి):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు,మంత్రాలయం నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి,సూచనలతో "తిరంగా యాత్ర" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామంలో ఉన్న పబ్లిక్ ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గవిగట్టు ఈరన్న,మండల అధ్యక్షుడు గవిగట్టు మల్లికార్జున పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి,ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే పెద్ద ఎత్తున మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని తెలిపారు."ప్రతి ఇంటికి ఒక చెట్టు -- ప్రతి గ్రామానికి పచ్చని వాతావరణం"అనే లక్ష్యంతో ప్రజలు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.మొక్కలు నాటడం





మాత్రమే కాకుండా వాటిని క్రమం తప్పకుండా సంరక్షించి,పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.దేశభక్తి, సామాజిక బాధ్యతతో నిర్వహిస్తున్న "తిరంగా యాత్ర" కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బసలదొడ్డి గ్రామ ప్రజలు పి అయ్యప్ప,కే.పెద్ద ఆంజనేయ, కే.రాజాబ్, యోహాన్,పి.వీరారెడ్డి, యు.తయన్న, బంగారి, నరసయ్య, రాఘవేంద్ర, బ్రాహ్మయ్య, పి. రామాంజినేయులు, గ్రామ టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com